

హుస్నాబాద్ టౌన్ : గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకన్న



కోహెడ మండల పరిషత్ కార్యాలయంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎంపీపీ కీర్తి

# నిరుపేదలకు 'గృహలక్ష్మి' వరం

- దసరాకు ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసుకోవాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న
- లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 8 : దసరా పండుగ రోజున గృహలక్ష్మి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గు పోసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో గృహలక్ష్మి పథకానికి ఎంపికైన 353 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం వరం లాంటిందన్నారు. గృహలక్ష్మి పథకం కింద బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నదన్నారు. దసరా, కార్తీక మాసంలో ఇండ్లకు ముగ్గు పోసుకుని కట్టుకోవాలని, విడతలవారీగా వారికి ఆర్థిక సాయం అందుతుందని చెప్పారు. గృహలక్ష్మి పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంత్రి తన్నీరు హరీశ్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సహకారంతో పట్టణానికి పెద్ద సంఖ్యలో ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. హుస్నాబాద్ ప్రజలపై ఎమ్మెల్యేకు ఉన్న ప్రేమ, అప్యాయతే ఇందుకు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అనిత, కమిషనర్ రాజశేఖర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు పెరుక భాగ్యారెడ్డి, కోమటి స్వర్ణలత, దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు, భూక్యా సరోజన, కో-ఆప్షన్ సభ్యులు లలిత, ఎండీ అయూబ్, అయిలేని శంకర్‌రెడ్డి, బొల్లం శ్రీలత, ఆర్ఐ కృష్ణ, మెప్మా కో-ఆర్డినేటర్ రాజు, ఆర్పీలు, వార్డు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**గృహలక్ష్మి పథకం పేదలకు వరం..**

కోహెడ, అక్టోబర్ 8 : ప్రభుత్వం ప్రవేశపెట్టి గృహలక్ష్మి పథకం పేదలకు వరంలా మారిందని ఎంపీపీ కొక్కుల కీర్తి అన్నారు. మండల పరిషత్‌తోపాటు పలు గ్రామాల్లో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. మండలంలోని 27 గ్రామాల్లో 294 మంది గృహలక్ష్మి పథకానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంతో పేదల సొంతింటి కల సాకారం కానుందన్నారు. నిరుపేదలు గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. త్వరలోనే రెండో విడుతలో మరి కొంతమందికి గృహలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు కోనె శేఖర్, సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్మణ్, సర్పంచులు, ఎంపీటీసీలు కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌రహీం తదితరులు పాల్గొన్నారు.



అక్కన్నపేట : లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎంపీపీ తదితరులు

**గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ..**

అక్కన్నపేట, అక్టోబర్ 8 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని ఎంపీపీ లక్ష్మీబీలూనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన 334 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లులేని నిరుపేదలకు ప్రభుత్వం రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నదన్నారు. మొదటి విడతలో ఎంపిక కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాసర్ల అశోక్‌బాబు, మాజీ జడ్పీటీసీ బీలూనాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలికి గృహలక్ష్మి**

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 8 : గృహలక్ష్మి పథకం పార్టీలకతీతంగా ప్రభుత్వం అందజేస్తున్నదనడానికి హుస్నాబాద్‌లో జరిగిన లబ్ధిదారుల ఎంపికే ఇందుకు నిదర్శనం. హుస్నాబాద్ పట్టణంలో 353 మంది నిరుపేదలను గృహలక్ష్మి పథకం కింద మొదటి విడతలో ఎంపిక చేశారు. పట్టణంలోని 18వ వార్డుకు చెందిన బోయిని కమల హుస్నాబాద్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా పనిచేస్తున్నారు. టీస్టాల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న కమలమ్మ గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోగా బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి విడతలోనే ఆమెను లబ్ధిదారుగా ఎంపిక చేసింది. ఇందులో భాగంగా ఆదివారం హుస్నాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమలమ్మకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అందజేశారు.



గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకన్న

## సంఘం అధ్యక్షుడిగా రాజిరెడ్డి

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 8 : హుస్నాబాద్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడిగా ముప్పిడి రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా బత్తిని సాయిలు, అధ్యక్షుడిగా ముప్పిడి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా పెట్టుగడి కనకరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అప్జల్, సహాయ కార్యదర్శిగా బొమ్మగాని రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా వి.లక్ష్మారెడ్డి, పూదరి మల్లేశం, పూదరి కనకయ్య, వి.ఆంజనేయులు, పచ్చిమట్ల సత్తయ్యను ఎన్నుకున్నారు.



ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

## దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తాం

**మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి**



చేర్యాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి

చేర్యాల, అక్టోబర్ 8 : దశలవారీగా సమస్యలన్నీ పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్నివార్డుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, మంచాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటన

బెజ్జంకి, అక్టోబర్ 8 : మండలంలోని తోటపల్లి, వీరాపూర్, బెజ్జంకి క్రాసింగ్, తిమ్మాయ్యపల్లి గ్రామాల్లో నేడు(సోమవారం) రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తోటపల్లిలో గ్రంథాలయం, ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం, అంబేద్కర్, వీరాపూర్‌లో బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన, బెజ్జంకి క్రాసింగ్, తిమ్మాయ్యపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైన ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సొసైటీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- అన్ని రంగాల్లో దూసుకుపోతున్న తెలంగాణ
- ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీ
- చేగుంట నుంచి బీ కొండాపూర్ వరకు బైక్ ర్యాలీ



చేగుంట మండలం బీ కొండాపూర్ యువ గర్జనలో మాట్లాడుతున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట, అక్టోబర్ 8: సొసైటీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఎంపీ నిధులతో నిర్మించిన సొసైటీ మొదటి అంతస్తు భవనాన్ని సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, కార్యవర్గం సభ్యులు, స్థానిక సర్పంచ్ దొరగొల్ల రాములు, ఎంపీటీసీ బెదర బోయిన భాగ్యమ్మతో కలిసి ప్రారంభించారు. మక్కరాజిపేటలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలోని దివ్యాంగులకు స్కూటీలు అందజేశారు. మండలంలోని బీ కొండపూర్‌లో నిర్వహించిన యువ గర్జన సందర్భంగా చేగుంట నుంచి బీ కొండపూర్ సింగరాయుడిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం వరకు (14 కిలోమీటర్లు) నిర్వహించిన బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 60 ఏండ్లలో ప్రజలు పడ్డ గోసను అధికారంలోకి వచ్చిన 9 ఏండ్లలో సీఎం కేసీఆర్ తీర్చారన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతులకోసం రైతు బంధు, రైతుబీమా, సబ్సిడీ ఎరువులు, విత్తనాలతోపాటు పంటకు మద్దతు ధర కల్పిస్తున్నారన్నారు. సహకార సంఘాలు, ఐకేపీలతో ప్రభుత్వమే కొంటున్నదన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని రానున్న ఎన్నికలలో ప్రజలోకి తీసుకెళ్లి,గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనక్ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, సర్పంచ్‌లు బాల్‌నర్సు, శ్రీనివాస్, రాములు, ఎంపీటీసీలు బండి కవిత విశ్వేశ్వర్, నవీన్, బెదరబోయిన భాగ్యమ్మ, ఉప సర్పంచ్ తోట రమేశ్, దుబ్బాక యూత్ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, యూత్ సభ్యులు సాబేర్, మహ్మద్ అలీ, డిష్ రాజు, క్రాంతి, చేగుంట డీసీసీబీ మేనేజర్ శశికాంత్‌రెడ్డి, డైరెక్టర్లు రాంరెడ్డి, రఘువీర్‌రావు, గణేశ్, సీఈవోలు శ్రీనివాస్, సంతోష్‌కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చేర్యాల, అక్టోబర్ 8 : మండలంలోని చుంచనకోట గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్‌రెడ్డి, మల్లన్న ఆలయ మాజీ డైరెక్టర్ సూటిపల్లి బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి నిధులు మంజూరు చేయడంతో కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వడ్లకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు పొట్టి నాగయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆది రాజు, బీఆర్ఎస్ యూత్ గ్రామ అధ్యక్షుడు జంగని మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో సెన్సార్ అలారాలు

చేర్యాల, అక్టోబర్ 8 : కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఆలయ రక్షణ కోసం ఆలయ వర్గాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం స్వామివారి గర్భ గుడి లో మూడు ద్వారాలకు సెన్సార్ అలారాలను ఏర్పా టు చేశారు. స్వామివారికి పూజలు, పవళింపు సేవ పూర్తి కాగానే గర్భ గుడికి తాళాలు వేస్తారు. అనంతరం ఎవరైనా వ్యక్తులు వాటిని ముట్టకుంటే వెంటనే శబ్ధాలు స్థానిక పోలీస్‌స్టేషన్ తోపాటు ఆలయ ఈవో మొబైల్ ఫోన్‌కు వినిపిస్తాయి. దీంతో వెంటనే ఆలయ సెక్యూరిటీతోపాటు పోలీసులు అప్రమత్తమయ్యేందుకు అవకాశం ఉంటుంది.